# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# జనగామ

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023

JANAGAON

పేజీలు : 12
PAGES


## సిద్దిపేట తరహాలో జనగామ అభివృద్ధి..

- జిల్లా కేంద్రం రూపురేఖలు మారుస్తా
- ఆశీర్వదిస్తే ప్రజాసేవలో ముందుంటా
- కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైపోతం.. బీజేపీని నమ్మితే నట్టేట మునుగుతం
- మోసగాళ్లను నమ్మితే గోస పడాల్సిందే
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

8



జనగామలో వృద్ధురాలిని ఓటడుగుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- స్వరాష్ట్రంలోనే సర్కారు కొలువుల కుంభమేళా
- వివిధ శాఖల్లో భారీగా అవకాశాలు కల్పించిన బీఆర్ఎస్ సర్కారు
- ముఖ్యంగా నీటిపారుదల, పోలీస్, విద్య, వైద్య, వ్యవసాయ శాఖల్లో మస్తు జాబ్‌లు
- టీఎస్‌పీఎస్సీ గ్రూప్స్ ద్వారా అనేక ఉద్యోగాలు
- మారుమూల ప్రాంతవాసులకూ నౌకర్లు.. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు అదనం




4లో

## పైసలిచ్చుడు లేదు..

# పైరవీకి తావులేదు..

### ఉమ్మడి జిల్లాలో పారదర్శకంగా వేలాది కొలువుల భర్తీ

పైరవీలు.. పైసా లంచం ఇచ్చే పనిలేకుండానే స్వరాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సర్కారీ కొలువులు దక్కాయి. 2014 తర్వాత తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖల్లో భారీగా ఉద్యోగాలు భర్తీచేయగా, ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి అవకాశాలు లభించాయి. ముఖ్యంగా నీటిపారుదల, పోలీస్, విద్య, వైద్య, వ్యవసాయ శాఖలతో పాటు గ్రూప్స్ ద్వారా అనేక ఉద్యోగాలు దక్కగా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నిండాయి. రెక్కల కష్టంతో పిల్లలను చదివించిన తల్లిదండ్రులకు, కొలువులతో బీఆర్ఎస్ సర్కారు చేయూతనందించడంతో వారి సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు, నౌకర్లు పొందినవారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టిన నియామకాల ప్రక్రియ వల్లే తమ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

*- జనగామ, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)*




### యువతకు చాలా అవకాశాలున్నయ్..

దేవరుప్పుల : మిగతా రాష్ట్రాలతో పోల్చితే మన తెలంగాణలో యువతకు ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయి. పట్టుదలతో వాటిని అందిపుచ్చుకోవాలి. తెలంగాణలో ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు చాలా ఉన్నాయ. నేను బీటెక్ పూర్తి కాగానే రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న అన్ని పోస్టులకు అప్లయ్ చేసిన. మొదట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వచ్చింది, కానీ చేయలేదు. రెండోసారి పంచాయతీ కార్యదర్శి జాబ్ వస్తే ఆరు నెలలు చేశాను. ఆ తర్వాత కానిస్టేబుల్ వచ్చింది. కానీ ఎస్సై కావాలనుకున్నా. పట్టుదలతో పరీక్ష రాసి జాబ్ కొట్టాను. ప్రస్తుతం ఖమ్మం పట్టణంలో చేస్తున్నా. వీటి మధ్యలో సింగరేణిలో ఉద్యోగం కూడా వచ్చింది. మా నాన్న చాలా కష్టపడి చదివించిండు. అందుకు ఫలితం దక్కింది. చాలా సంతృప్తిగా ఉంది. ఇదంతా కేసీఆర్ సర్కారు వల్లే సాధ్యమైంది. యువత అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఏదైనా సాధించవచ్చు, ఉద్యోగాలు మన దగ్గరికే రావు కదా.

**- జాటోత్ రమేశ్ నాయక్, ఎస్సై, మాల్యాతండా, దేవరుప్పుల**



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

- పోలింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి
- ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య
- ప్రిసైడింగ్ ఆఫీసర్లకు రెండు రోజులు శిక్షణ

2

## భారీగా గంజాయి పట్టివేత

- జనగామలో రూ.50 లక్షల సరుకు సీజ్
- కాజీపేటలో 14.50 కిలోలు, ఏటూరునాగారంలో 5 కిలోలు స్వాధీనం
- వేర్వేరుచోట్ల నలుగురిపై కేసు నమోదు

IVలో

జనగామలో సీజ్ చేసిన గంజాయిని చూపుతున్న ఎక్సైజ్ అధికారులు






రఘునాథపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

## గ్రామాల అభివృద్ధే నా ఎజెండా

- ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గానికి సేవలందిస్తా
- అవినీతి కాంగ్రెస్, మతోన్మాద బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

8లో